


# ఫస్ట్ టైమ్

— అర్చనా చౌహాన్

ఎప్పుడు, ఎలా వచ్చి కూర్చున్నానో తెలీదు. అందరూ నావైపే చిత్రంగా చూస్తున్నారని మాత్రం తెలుసు. ఆ చూపులకుఅర్థం కూడా తెలుసు. కాని నన్ను నేను సంబాళించుకోలేకపోతున్నాను. గుండెదడ ఎంతకీ తగ్గట్లేదు. వళ్లంతా ఒకటే వొణుకు. అక్కడ నిలుచున్నంతసేపూ నా గొంతు కూడా విపరీతంగా వొణికిందని వేరేగా చెప్పనక్కర్లేదు.

'స్మితా...' ఎవరో ఏదో అడగడానికి ఆయత్తమవుతున్నారని గ్రహించాను.

ఖర్మ!

ఈ చిత్రహింస ఇక్కడితో అయిపోలేదు కదూ?

ఓసారి లోనికి వూపిరి పీల్చుకుని తలెత్తాను. ఎదురుగా భూతద్దాల్లాంటి కళ్లద్దాల్లోంచి గుడ్లగూబలా మిటకరిస్తూ దీపక్, దెబ్బకి ఠారెత్తిపోయారు. సెమినార్ ఇచ్చినాళ్ళంతా అపరాధులైనట్టు, వీడేదో నేరపరిశోధన చేస్తున్నట్టు అనుమానాలడుగుతాడు. పైగా మేధావి లెవెలు!

నేనిచ్చిన వెధవ సెమినార్ ఎలా ఏడ్చిందో ఆ దేవునికెరుక. నలభై అయిదునిమిషాలపాటు వాగిన నాకే ముక్క గుర్తులేదు. అక్కడ అందరి ముందూ నిలబడి వంచిన తల ఎత్తకుండా సెమినార్ పేపర్ని గడగడా చదివేసానంతే! ఆ చదవడంలో కూడా కొన్నిచోట్ల నా రాత నాకే అర్థం కాక, ఆఖరిక్షణంలో గీకిన గీతల సారాన్ని అన్వయించుకోలేక అవస్థపడిపోయాను. అలాంటి సెమినార్లో కూడా వీడికి అనుమానాలు వచ్చాయంటే.. గోవిందా! దొరికినప్పుడు నేను జవాబులు చెప్పలేను. మార్కులు అన్నీ గోవిందా!

దీపక్ ఏదో అడుగుతున్నాడు.

కళ్ళముందు మబ్బుతెరలాంటిది కమ్ముకు పోతున్నట్టు అనిపిస్తుంటే ఓసారి కళ్ళు ఆర్పి తెరిచాను. కాని అది తొలగట్లేదు.

'కమ్ ఎగైన్?' అన్నాను.

దీపక్ తన ప్రశ్నని రిపీట్ చేశాడు.

ఏదో డబ్బాలో గులకరాళ్ళు వేసి దొర్లించినట్టుగా లొడలొడా అతని మాటలు వినిపిస్తున్నాయే తప్ప భావార్థం అంతుబట్టట్లేదు. కొంపదీసి ఏ లాటినో, సంస్కృతమో మాట్లాడడం లేదు కదా?

'అవ్వచ్చు' పైకే అనేశాను.

అందులో అతనికి ఏం సమాధానం దొరికిందో తృప్తిగా తల పంకించాడు. అంతలో ఇంకెవరు ఏదో ప్రశ్న అడిగారు.

నా గొంతు పిడచగట్టుకు పోతోంది. మాట పెగలట్లేదు. ఇక ఆ ప్రశ్నలకు జవాబులేమివ్వనూ?

వెనకాల కూర్చున్న మేడం అందుకుని జవాబిచ్చారు. ఆవిడకి నా అవస్థ అర్థమయిందనుకున్నాను. ఎక్కడా? మరు నిమిషంలో ఆవిడ కూడా వెనక్కి తిరిగి నన్నేదో అడుగుతోంది. నేనింక ఏ ప్రశ్నకి జవాబు చెప్పలేకపోయాను. క్లాసవగానే మేడం గదిలోకి పిలిచింది.

'ఇంత చెత్త సెమినార్ నా జీవితంలో విన్లేదు. పరీక్షల్లో మార్కులు బాగానే వస్తాయి. మరి సెమినార్ ఇలా అఘోరించిందేం? పైగా వొక్క ప్రశ్నకూ సమాధానం చెప్పలేదు. ఛ! ఛ! ఇలాగే సాగితే ఫెయిలై పోతావు. జాగ్రత్త' అంటూ చెడామడా తిట్టేసింది.

నోర్మూసుకుని విన్నదంతా విని గుడ్లనీరు కక్కుకుంటూ బైటికి వచ్చాను.

ఛీ! ఇంత అవమానం జీవితంలో ఎరుగను. అసలు ఇంతకుముందు ఎప్పుడైనా సెమినార్ ఇస్తేగా?

అసలు ఎం.ఎ.లో ఇన్ని కతలుంటాయనుకోలేదు. సెంట్రల్ యూనివర్శిటీ కాబట్టి బోధనా పద్ధతే వేరుగా వుంది. ప్రతి స్టూడెంటూ సెమినార్ ఇవ్వాలి. అంటె ఒక టాపిక్ మీద మనమే లెక్చర్ లాంటిది రాసుకుని క్లాసందరిముందూ మాట్లాడాలి. దానిమీద ఇతరులకి వచ్చే అనుమానాలకు, వాళ్ళ ప్రశ్నలకు సమాధానమివ్వాలి. ప్రొఫెసర్లు కూడా స్టూడెంట్స్‌లో కూర్చుంటారు. మనల్ని ప్రశ్నలడుగుతారు. మన పెర్ఫామెన్స్‌ని బట్టే మార్కులుంటాయి. అవి ఫైనల్స్‌లో కూడా కలుస్తాయి. అందుకే సెమినార్లు చాలా ముఖ్యం. ప్రతి కోర్సుకి వొకటి చొప్పున కనీసం నాలుగు సెమినార్లు

### సన్నీ వర్సెస్ రవీనా

ఈమధ్య సన్నీ డియోల్‌తో కలిసి నటించిన ఒక సినిమాలో తనకు తెలీకుండా రెండు పాటలను కట్ చేసేశారని రవీనా టాండన్ సన్నీ డియోల్ మీద, దర్శకుడి మీద యూనిట్ అందరి ముందు ఎగిరెగిరి పడిందట. ఈ విషయమై ఆమెను కదిలిస్తే 'అబ్బే అదేం లేదే' అంది.



ఇవ్వాలి. అందరూ పరమ ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఏ ఉత్సాహమూ లేనిదీ నాకే! పైగా వొకటే భయం. వొణుకు. నాకు స్టేజీ ఫియర్ వుందో లేదు తెలీదు. తెలుసుకునే అవకాశమే రాలేదు. కాని వరస చూస్తే నాకు స్టేజీ ఫియర్‌తో పాటు ఆత్మన్యూనత భావం కూడా వున్నట్టుంది. ఇది నా మొదటి సెమినార్. ఇంకా మూడున్నాయి. కణ్ణన్ సర్‌దయితే రేపే వుంది. రేపటి సెమినార్ గురించి తలుచుకుంటూ గుండె బేజారెత్తింది. రాత్రంతా ఆ టెన్షన్‌తో నిద్రపట్టడం లేదు.

కళ్ళుమూస్తే ఉదయం సెమినార్ సంఘటనలే కన్పిస్తున్నాయి. అందరిముందు నిలబడి వొణుకుతూ మాట్లాడడం.. ఆ నెర్వస్‌నెస్.. బాబోయ్! మళ్ళీ అలాంటి పరిస్థితి తలుచుకుంటేనే గాబరాగా వుంది. ఇవాళ్టిలాగే రేపుకూడా అందరిముందు ఫూల్‌వవుతానన్న భయంతో సెమినార్‌కి సరిగ్గా ప్రిపేర్ కూడా అవలేక పోయాను. ఏదయితే అదయింది రేపు కాలేజీకి వెళ్లకూడదని నిర్ణయించుకున్నాను. దాంతో అలజడికి గురి అవుతున్న మనసు కాస్త ఉపశమనం పొందింది. మాగన్నుగా నిద్ర పట్టింది.

తెల్లవారుజామునే పెరట్లో కూర్చుని కాఫీ తాగుతున్నాను. కాలేజీ నుంచి తీసేస్తారేమో లేక ఫెయిల్‌వుతానేమోనని మనసు పీచుపీచు మంటోంది. అయినా ఏదయితే అదయింది. సెమినార్ జోలికి మాత్రం వెళ్ళనని బింకంగా కూర్చున్నాను.

'కాలేజీ కెళ్ళవా?' తీరికగా కూర్చున్న నన్ను అమ్మ అడగనే అడిగింది.

ఇంతలో మాయింట్లో పనిచేసే సుబ్బి వచ్చి రంగడు వచ్చాడంది. రంగడంటె దాని పెనిమిటి.

'రమ్మను' అంది అమ్మ.

రంగడొచ్చాడు.

'అమ్మగారు! కొబ్బరి బొండాలు దించాలని కబురంపారట' అన్నాడు.

నేను ఆశ్చర్యంగా అమ్మకేసి చూశాను.

'అవునురా! గుచ్ఛలు గుచ్ఛలున్నాయి. కాస్త దించి పెడుతూ' అని అంటోంది అమ్మ.

'అమ్మా! వీడు.. బొండాలు దించుతాడా?' నేను అపనమ్మకంగా అడిగాను.

'అవునట'

నాకు తెరలుతెరలుగా నవ్వు ముంచుకొచ్చింది. పోయినేడు రంగడు బొండాల్ని దించిన వైనం గుర్తొస్తే నవ్వాగదు మరి. బొండాలు దించడానికని గతి వేసవిలో అక్క సుబ్బితో చెప్పింది. వాళ్ళ తమ్ముడు తాటిచెట్టునుంచి కల్లు దించడంలో ఆరితేరినాడట. మాకు కొబ్బరి బొండాలు తాగాలనిపించినా ఆ మధ్యాహ్నం సుబ్బి తమ్ముడు వూళ్ళో లేడు. కబురంపితే రంగడిని తీసుకొచ్చింది సుబ్బి.

అతనెప్పుడూ ఇలా ఎక్కలేదట. ప్రయత్నిస్తానని చాలా ఉత్సాహంగా అన్నాడు మేమూ సరేనన్నాం.

మా పెరట్లోని ఆ కొబ్బరి చెట్టు చాలా పాతది. ఏపుగా పొడుగ్గా పెరిగింది. దాని ఎత్తుకి కర్ర అందదు. ఎక్కి బొండాలను దించాల్సిందే.



బ్యాచ్‌లర్–బెంద్రే

'అయాంఎ బ్యాచ్‌లర్' పాటతో అమ్మాయిల నిద్ర పోగొట్టిన అక్షయ్ ఖన్నాకు పొగరని వినికిడి. అయితే ఈ కుర్రాడు సొనాలిబెంద్రేతో కొంచెం చనువుగా వుంటున్నాడని, అంటీముట్టనట్టు కాకుండా స్నేహంగా మసలుతున్నాడని తెలుస్తోంది. ఇది ఏ ప్రేమకథకు నాందో?

రంగడు దాని వద్దకు వచ్చి ఎత్తు బేరీజు వేశాడు. ఆ ఎత్తుచూసి వాడి మొహంలో కాస్తంత తటపటాయింపు కనబడినా చివరకు ఎక్కడం మొదలెట్టాడు. బొడ్లో కత్తి దోపుకుని నెమ్మదినెమ్మదిగా పైకి ఎకబాకుతున్నాడు.

మేము కుతూహలంగా చూస్తున్నాం. చూడడానికి సామాన్యంగా అన్పించినా అది చాలా ప్రమాదంతో కూడిన పని. అతని కాళ్లు వణకడం స్పష్టంగా కన్పిస్తోంది. చెమటలు ధారాపాతంగా కారిపోతున్నాయి. మొహంలో ఫుల్‌టెన్షన్! బహునెమ్మదిగా పాకుతున్నాడు. నేర్పు వున్నవారైతే ఎప్పుడో ఎక్కేసేవారు. అతని అవస్థని మేము బిగపట్టిన వూపిరితో చూస్తున్నాను.



చర్చిగేట

మమతా కులకర్ణి ఒక సినిమా షూటింగ్‌లో కాలు విరగ్గొట్టుకుని ఆ తర్వాత. సినిమా నుంచి తనను తొలగించారని నిర్మాతలపై మండిపడింది. ఇప్పుడా కథ సుఖంగా కంచికి వెళ్ళింది. 'చర్చిగేట్' సినిమాలోకి మమతను ఎట్టకేలకు నిర్మాతలు మళ్ళీ చేర్చుకున్నారు.

ఎట్టకేలకు అతను అతి కష్టమ్మీద బొండాల వద్దకు చేరాడు. అంతదూరంనుంచి కూడా అతని టెన్షన్ స్పష్టంగా తెలుస్తోంది. అంతలో వొక ఘోరం జరిగిపోయింది. బొండాలు తీయడానికి అతను బొడ్లోంచి కత్తి తీస్తుంటే చెమటపట్టి వొణుకుతున్న అతని చేతిలోంచి కత్తి జారి ఖంగుమన్న శబ్దంతో కిందపడింది. దాంతో పాటు అతని చూపూ కిందపడింది. తాను భూమికి ఎంత ఎత్తులో, ఎంత క్లిష్టమైన పరిస్థితిలో వున్నాడో అర్థమై కళ్ళు తిరిగాయి కాబోలు. గబగబ కిందికి దిగసాగాడు.

'ఆగాగు. సగంలో ఆగు. కర్రకు కత్తి కట్టి అందిస్తాను' అంది అక్క అంటూనే వుంది.

అతను కత్తికోసం దిగుతున్నాడనుకుంది ఆమె. కాని ఆమె మాటతో మరింత బెదిరిపోయి సర్రున కిందికి జారాడు.

'నాకు రాదు. వొగ్గెయ్యండమ్మా!' అంటూ వెనక్కి తిరిగి చూడకుండా చెమట కూడా తుడుచుకోకుండా పారిపోయాడు.

కొబ్బరినీళ్ళు తాగుదామని ఆశపడ్డ మా ప్రాణాలు వుసూరుమన్నాయి కానీ బాగా నవ్వుకున్నాము.

అలాంటి రంగడి చేతిలో బోండాలు దింపించేది?

అమ్మకి చెబుదామనుకున్నంతలో రంగడు తొండలా జరజరా చెట్టుపైకి ఎగబాకి చాకచక్యంగా బొండాలను కొట్టి పడేశాడు. అతిలాఘవంగా దిగి వచ్చేశాడు. నేను నోరు తెరచుకుని చూస్తుండిపోయాను.

'నీకు ఎక్కడం రాదు కదా? ఎలా ఎక్కావ్?' ఆశ్చర్యంగా అడిగాను.

'పెతిపనికి మొదటిసారి వుంటుంది గదమ్మా? అప్పుడంటె మొదటిసారిగాబట్టి బెదిరిపోయాను గానీ తర్వాత్తర్వాత మా బామ్మర్ది కాడ పట్టుబట్టి నేర్చుకున్నా. మొదటిసారే బయ్యం! అలవాటైతే అదే సర్దుకు పోతోంది' తల గోక్కుంటూ చెబుతున్నాడు.

బాప్‌రే! చదువు రాకున్న ఎంత పెద్ద మాటన్నాడూ? దేర్ ఇజ్ ఆల్‌వేస్ ఎ ఫస్ట్‌టైమ్ ఫర్ ఎవ్రిథింగ్!

ప్రతి పనికీ మొదటిసారంటూ వుంటుంది. తెలీని పనికాబట్టి అలవాటు లేదు కాబట్టి భయపడడం సహజం. అంతమాత్రం చేత పిరికి వాళ్ళల్లా రంగాన్నే వదిలేసి పారిపోనక్కర్లేదు. అదే జరిగితే ప్రపంచంలో సగంపనులు ఆగిపోయేవి.

అప్పుడెప్పుడో ఆ రాజేవరో సాలీడు చూసి గుణపాఠం నేర్చుకున్న కథ గుర్తొచ్చింది.

నా సాలీడు ఈ రంగయ్యే!

టైం చూశాను. ఎనిమిదింపావు.

కణ్ణన్ క్లాస్ రెండవ పీరియడ్‌లో వుంది. నా సెమినార్ టైమ్‌కి చేరుకోవచ్చు.

ఒక్క ఉదూటున లేచి తయారవడానికి పరుగెత్తాను.